# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 09 సెప్టెంబర్ 2024 **తెలంగాణ ప్రాంతీయం**


## గ్రామాల్లో కనిపించని పంచాయతీ కార్యదర్శులు

**పంచాయతీ కార్యదర్శులకు కలెక్టర్ ఆదేశాలు**

**ఆదేశాలను పట్టించుకోని కార్యదర్శులు**

**కారేపల్లి, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):** వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి పలు గ్రామాలు అతలాకుతల మవుతున్న పట్టించు కునే వారు కరువుతున్నారని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారేపల్లి మండల పరిధిలోని 41 గ్రామ పంచాయతీలు కలవు. ప్రతి గ్రామ పంచాయతీకి కార్యదర్శులను నియమించి నప్పటికీ కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు చుట్టపు చూపుల వచ్చి పోతుండడం గమనార్హం. ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీలో పనిచేసే కార్యదర్శులు వర్ష ప్రభావం వల్ల మూడు రోజులపాటు గ్రామంలోని సమస్యలను పరిశీలిస్తూ గ్రామస్తులు అవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచనలిస్తూ పంచాయతీలోని పడుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మాత్రం కలెక్టర్ ఆదేశాలకు లెక్కచేయకుండా పంచాయతీ కార్యదర్శులు బేఖాతర్ చేస్తున్నారని గ్రామాల




ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శులు రాకపోయినా కనీసం ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడం బాధాకరమని పలువురు వాపోయారు. ఇప్పటికైనా కలెక్టర్ సారు స్వయంగా గ్రామాలలో తిరిగితే గ్రామాల్లో వర్షపు నీరు ఇండ్లలో రావడం, సైడ్ డ్రైనేజీ నిండిపోవడం, ఇండ్ల చుట్టూ నీరు చెరువుల ఉండడం, రహదారులు పరిస్థితి, కూలిపోయిన ఇండ్ల గురించి తెలుస్తుందని మండల ప్రజలు కోరుతున్నారు.

**దుండిగల్ మున్సిపల్ మల్లంపేట కత్వా చెరువులో**

# కూల్చివేతలపై హైడ్రా దూకుడు

- దుండిగల్ మున్సిపల్ మల్లంపేట కత్వా చెరువులో కూల్చివేతలపై దూకుడు పెంచిన హైడ్రా
- 11 విల్లాలు కూల్చివేత, రెండు ఎకరాల కత్వా చెరువు స్థలం స్వాధీనం
- లక్ష్మీ శ్రీనివాస్ కన్స్ట్రక్షన్ పై కేసు నమోదు
- 20 అక్రమ నిర్మాణాలుగా గుర్తించిన ఇరిగేషన్ శాఖ అధికారులు





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ మల్లంపేట గ్రామ సర్వేనెంబర్ 170/1 కత్వ చెరువులో లక్ష్మీ శ్రీనివాస్ కన్స్ట్రక్షన్ వారు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన 20 విల్లాలను అక్రమ నిర్మాణాలుగా ఇరిగేషన్ శాఖ అధికారులు గుర్తించారు. అక్రమ నిర్మాణాల గుర్తింపు పై హైడ్రాధికారులకు నివేదిక అందించడంతో ఆదివారం హైడ్రాధికారులు చెరువు ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో నిర్మాణం జరిగిన 11 విల్లాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఈ కూల్చివేతల సందర్భంగా దుండిగల్ తహసిల్ర్ సయ్యద్ అబ్దుల్ మతిన్, ఇరిగేషన్ ఏఈ సారా, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, దుండిగల్ సిఐ సతీష్ -మిగతా 2లో

## భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్వినికు నివాళ్లు



-మిగతా 2లో

## భారతదేశంలో సమస్యలన్నింటికీ పరిష్కారం రాజ్యాంగంలో ఉంది



-మిగతా 2లో

## వైద్యులు చేసే సేవలు వెలకట్టలేనివి

**- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి**

**- సిగ్మా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

కుమారస్వామి అన్నారు. ఆదివారం నాడు శేర్లింగంపల్లి మండలంలోని మాదాపూర్‌కు చెందిన గఫూర్ నగర్‌లో సిగ్మా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సిగ్మా హాస్పిటల్ డైరెక్టర్ శ్రీనివాస్, వైద్య బృందం పర్యవేక్షణలో ఉచిత వైద్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అపార్ట్మెంట్లో నివసించే ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత రక్త పరీక్షలు, బీపీ-షుగర్ టెస్టులు చేశారు. ఉచితంగా మందుల పంపిణీ కూడా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ డాక్టర్స్ ఎన్నింటినో త్యాగం చేసి ఈ స్థాయికి వచ్చారు. వైద్యులు చేసే సేవలు అనన్యమైనవి, అమోఘమైనవి. వారికి సమాజమంతా




సహకరిస్తూ, అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో రక రకాల వ్యాధులు, వైరస్‌లు వ్యాపిస్తున్నాయి అయినా కూడా మార్పులకనుగుణంగా వైద్యులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రోగులకు సేవలందిస్తున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. దుండ్ర కుమారస్వామి, ఈ ఉచిత వైద్య శిబిరంలో రామ్ గోపాల్ రెడ్డి, గురు బచ్చన్ సింగ్, హైదరాబాద్ ఆప్సో ప్రెసిడెంట్, మారుతి శంకర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### దుండిగల్ మున్సిపల్ మల్లంపేట కత్వా చెరువులో

# కూల్చివేతలపై హైడ్రా దూకుడు



(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో భారీ హిటాచి జెసిపిల సహాయంతో కూల్చివేతలు కొనసాగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ మాట్లాడుతూ కత్వాచెరువు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ ప్రాంతంలో శ్రీలక్ష్మి శ్రీనివాస కన్స్ట్రక్షన్ వారు నిర్మించిన 20 విల్లాలను అక్రమ నిర్మాణాలుగా గుర్తించామని వాటిలో 11 విల్లాలు పూర్తిగా కూల్చివేశామని మిగిలిన విల్లాల కూల్చివేతకు నోటీసులు జారీ చేసినట్లు పేర్కొ న్నారు. రెండు వారాల్లోగా మిగిలిన విల్లాల్లో నివాసముటున్న వారు తమ నివాసాలను ఖాళీ చేసి వెళ్లాలని నోటీసుల్లో వివరించినట్లు తాసిల్దార్ తెలిపారు. చెరువుల పరిరక్షణకు హైడ్రాధికారులు చేపడుతున్న కూల్చివేతలను స్థానిక ప్రజలు, సామాజికవేత్తలు అభినందనలు తెలుపుతున్నారు.

# భారతదేశంలో సమస్యలన్నింటికీ పరిష్కారం రాజ్యాంగంలో ఉంది

### - ప్రభుద్ధ భారత్ ప్రచార కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్

**అల్వాల్, సెప్టెంబర్ 8 ( నినాదం న్యూస్)**

భారతదేశంలో సమస్యలన్నింటికీ పరిష్కార మార్గం విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోనే ఉందని ప్రభుద్ధ భారత్ ప్రచార కమిటీ సభ్యులు సీనియర్ అంబేద్కర్ వాది దుర్గ ప్రసాద్ తెలిపారు. ఆదివారం లోతుకుంట చౌరస్తాలోని విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 79 వ వారం జ్ఞానమాల నిర్వహణలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా రాజ్యాంగంలోని పీఠి కతో సభ్యుల చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉత్పన్నమవుతున్న ప్రతి సమస్యకు రాజ్యాంగంలో పరిష్కారం ఉందని స్పష్టం చేశారు. నేటి యువతరానికి అంబేద్కర్ భావజాల వ్యాప్తి తో పాటు రాజ్యాంగం లోని హక్కులను అధికారాలను తెలియజేయవలసిన బాధ్యత అందరిపై ఉందని రైల్వేలో రిటైర్డ్ అధికారి త్యాగరాజు చెప్పారు. అంబేద్కర్ విగ్రహాలు ఉన్న ప్రతి చోట తప్పనిసరిగా జ్ఞానమాల నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలకు ఇది ఒక నివాళి అని చెప్పారు. కార్యక్రమంలో ఆనంద్ బాగ్ విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యులు త్యాగరాజ్, జస్వంత్ రావు, కె రామ్మోహన్, దుర్గాప్రసాద్ కూతురు జశ్వంత్, లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు పిఎస్ అనంతరాజు , సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, పురం కన్నయ్య, అస శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.



### టెక్వేవ్ ఇన్ఫోటెక్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో

# వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణి

**ఖమ్మం, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):**

ఖమ్మం జిల్లాలో వరద ఉధృతికి నిరాశ్రయులుగా మిగిలిన లోతట్టు ప్రాంతాలు కవిరాజ్ నగర్, దంసాలపురం, దానవాయి గూడెం, జలగం నగర్,నాయుడు పేట లలో వరద బాధిత వేయి కుటుంబాలకు ఆదివారం టెక్వేవ్ ఇన్ఫోటెక్ సాఫ్ట్ వేర్ సంస్థ చైర్మన్ అండ్ ప్రెసిడెంట్ గుమ్మడపు దామోదరరావు సూచన మేరకు డైరెక్టర్ రమేష్ రావు,అడ్మిన్ మేనేజర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో బియ్యం తో పాటు నిత్యావసర సరుకులను పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రమేష్,మౌనిక్ కుమార్, రాజేంద్ర ప్రసాద్,అనిల్,నరసింహారావు, అనూష,శ్రావణి, నవీన్, శివ, సాయి,మహేష్,సాయి కుమార్, రాజేష్, దుర్గా, ప్రసాద్, నవీన్,శ్రీను, సాయి,రాంబాబు,సాయి,గోపి కృష్ణ,కౌశిక్,యాసిన్ పాషా, సత్యనారాయణ, వెంకట్ సాయి కుమార్, మణికంఠ రాజ, వినయ్, బ్రహ్మయ్య, ఉదయ్,వినోద్ కుమార్,పవన్,సాయి కుమార్ పాల్గొన్నారు.



# భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్వినికు నివాళ్లు

### కుటుంబ సభ్యులకు బీపీ నాయక్ పరామర్శ

### పదివేల రూపాయల ఆర్థిక సహాయం

### అశ్విని లాంటి యువ శాస్త్రవేత్తలను కోల్పోవడం అత్యంత బాధాకరం : బీపీ నాయక్



**కారేపల్లి, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):**

ఇటీవల వరద ముంపులో ప్రాణాలు వదిలిన భారత యువ శాస్త్రవేత్త డాక్టర్ అశ్విని, వారి తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ పరామర్శించారు. ఇక్రిసాట్‌లో వ్యవసాయ శాస్త్రవేత్తగా విధులు నిర్వహిస్తున్న గిరిజన బిడ్డ డాక్టర్ అశ్విని, చతిస్గడ్ రాయపూర్ వ్యవసాయ శాస్త్రవేత్తల సదస్సుకు పాల్గొనడానికి వెళ్తున్న తరుణంలో వరద ముంపులో కొట్టుకుపోయి ప్రాణాలు వదలడం బాధాకరమన్నారు. మృతుల చిత్రపటాలను పూలమాలలు వేసి నివాళులర్పించారు, కుటుంబానికి పదివేల రూపాయలు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ.. అశ్విని లాంటి అత్యంత ప్రతిభ, నైపుణ్యం గల శాస్త్రవేత్త, నిపుణులను కోల్పోవడం అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి మద్దతుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, నర్సింగ్ శ్రీనివాస్, అడపా పుల్లారావు, సంతోష్, తొగర శ్రీను, తురక అనిల్, ప్రేమ్, రమేష్ నాయక్, సూర్య, గోపి, ధనుష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేరీ మాత జన్మదిన మహోత్సవ వేడుకలు

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 8 నినాదం న్యూస్**



మండల కేంద్రంలోని ఆర్.సి.యం చర్చిలో ఆదివారం పరిశుద్ధ మేరీ మాత జన్మదిన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు తెలిపారు. తొలుత విచారణలోని సంఘం సమక్షంలో పరిశుద్ధ మేరీ మాత గ్రోటో నుండి ప్రదర్శనగా బయలుదేరి, జోజప్ప సహాయంతో చర్చిలోకి ప్రవేశించారు. అనంతరం ఫాదర్ యాకోబు ప్రసంగిస్తూ... సృష్టిలోని ఆరంభంలో ప్రధమ అవ్వ ద్వారా ఈ లోకానికి వచ్చిన పాపాలను ఆధ్యాత్మిక రెండో తల్లిగా పరిశుద్ధ మరియమ్మ ఆ పాపాన్ని జయించి సర్వశక్తిమంతుడైన యేసుక్రీస్తు ప్రభువు వారికి జన్మనిచ్చి ప్రపంచానికి త్యాగం చేసిందని గుర్తు చేశారు. అనంతరం చిన్నారి పిల్లలతో కేక్ కటింగ్ నిర్వహించి భక్తులకు విశ్వాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ సిస్టర్స్ సుపీరియర్ మేరి శాంతాల్, ప్రిన్సిపల్ మహిత, దామరిస్, స్థానిక పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ ముత్తమాల శ్రీనివాసరావు, పూజ, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రామ్మూర్తి, అంబోజు నారాయణ, రాంబాబు, మహిళ నాయకులు సులోచన, రుక్మిణి, అన్నపూర్ణ, రాజీ,మంగా, ఝాన్సీ, జయమ్మ, కుమారి, సునీత, విజయ్ కుమారి, రమణ, కనకలక్ష్మి, అన్నమ్మ, యూత్ సభ్యులు మద్దెల నవీన్, బొబ్బిలి జీవన్, కిరణ్, ఉదయ్, సందీప్, జోజి, చిన్ను, క్రీస్తు రాజు, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణ హై స్కూల్లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

**అల్వాల్, సెప్టెంబర్ 8( నినాదం న్యూస్)**

ఓల్డ్ అల్వాల్ లోని నారాయణ హై స్కూల్‌లో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నారులను గణేష్. శివపార్వతుల వేషధారాల అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రిన్సిపల్ ఉమా, కోఆర్డినేటర్స్ కిరణ్ బాబు, దీప్తి, అంబిక, అకాడమిక్ ఇంచార్జ్ శైలజ, రామకృష్ణ, శ్రీలక్ష్మి, హర్షిత, సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# వినాయక చవితి వేడుకల్లో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్) ప్రతినిధి**
మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలోని ప్రజాపతి ఎలైట్స్ అపార్ట్మెంట్స్, లక్ష్మి షెఫర్ అపార్ట్మెంట్స్, దత్త సాయి నగర్ కాలనీ, మియాపూర్ విలేజ్‌లలో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపల వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమలలో పాల్గొని కార్పొరేటర్ ప్రత్యేక పూజలు చేశారు. మియాపూర్ డివిజన్ ప్రజలకు వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జేరిపేటి రామరాజు, తిమ్మరాజు, ప్రజాపతి ఎలైట్స్ అపార్ట్మెంట్స్, లక్ష్మి షెఫర్ అపార్ట్మెంట్స్, అసోసియేషన్ సభ్యులు కిషోర్, హరి కృష్ణ, చంద్రమౌళి, నాయుడు, హరిబాబు, చక్రి, శివ, దత్త సాయి కాలనీ వాసులు. రవికృష్ణ, రాంబాబు, శంబాబు, వీరాంజనేయులు, దుర్గారావు, రంగనాయకులు, మారుతి, నాగరాజ్, మహమ్మద్ ఖాజా, మారుతి రావు, మియాపూర్ విలేజ్ వాసులు రాజు, శేఖర్, సాయి, స్వామి, రవి, గిరి, మహేష్, శ్రీకాంత్, బాబూరావు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.






# పేద ప్రజలకు సరసమైన ధరలకు వైద్య సేవలు అందించాలి

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**అల్వాల్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
ప్రజలకు సరసమైన ధరలకు వైద్య సేవలు అందించి ప్రజల మన్నలు పొందినప్పుడే వ్యాపార అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారం కడిల్ కేర్ క్లినిక్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, నిర్వాహకులు డాక్టర్ ఎన్ నరేష్ కుమార్, డాక్టర్ పూజ మాలి ,ఓల్డ్ ఆల్వాల్ రెడ్డి ఎంక్లేవ్ ,సుచిత్ర రోడ్డు. అస్తమా పేషెంట్లకు చిన్నపిల్లలకు అని రకాల వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సరియైన సదుపాయాలు కల్పించి సరైన వైద్యం అందించాలని మైనంపల్లి నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో మనోజ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సర్వేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధిత కాలనీలలో నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే వినోద్

**బెల్లంపల్లి సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
బెల్లంపల్లి పట్టణంలో వరద బాధిత వార్డులైన 28,32వార్డుల ప్రజల కష్టాలు తీర్చేందుకు వినాయక చవితి సంధర్భంగా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తున్నట్లు స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా వర్షాలు పడ్డాయంటే చాలు పట్టణంలోని రాంనగర్,హనుమాన్ బస్తీలలోని ప్రజల ఇండ్లలోకి వరద నీరు చేరి ఇబ్బందులు పడుతుంటారు.ఈ విషయం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు తెలియజేశారు.వెంటనే ఆయా వార్డులలోని కాలనీలలో ఎమ్మెల్యే స్వయంగా స్థానిక అధికారులు నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాంనగర్ కాలనీవాసుల సౌకర్యార్థం 2కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం,అదేవిధంగా 28వ వార్డులో ఎస్ వి ఎస్ పాఠశాల నుండి ఇందిరమ్మ కాలనీ వరకు 80లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నాల నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా 32వ వార్డులోను కోటి రూపాయలతో బాబుక్యాంపు బస్తీ నుండి హనుమాన్ బస్తి వరకు నాల నిర్మాణ పనులకు హామీ ఇచ్చి వెంటనే పనులు మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,ఆర్ డి ఓ హరికృష్ణ,పలువురు ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దావా రమేష్,మునిమంద రమేష్, దాసరి ప్రతాప్,మేకల శ్రీనివాస్,నెలికంటి శ్రీధర్,కొత్తపల్లి శ్యాం,మధు, శ్రీనివాస్, గద్దల కుమార్ కార్యకర్తలు,యువకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుడికి ప్రత్యేక పూజలు

### - గ్రామాలలో వినాయక నవరాత్రుల సందడి



**కారేపల్లి, సెప్టెంబర్ 08 (నినాదం న్యూస్):**
కారేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో తొమ్మిది రోజులపాటు గణనాథుడు ప్రత్యేక పూజలు అందుకోనున్నారు. నవరాత్రుల్లో భాగంగా వాడవాడలో శనివారం గణేశుడు కొలువుదీరాడు. కారేపల్లి మండల కేంద్రంతో పాటు భాగ్యనగర్, ఉసిరికాయలపల్లి, బిక్యాతండ, సూర్యతండ, సీతారాంపురం గ్రామాల్లో కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు చేసినా అనంతరం ప్రసాదాలను పంచిపెట్టారు. వినాయక నవరాత్రి ఉత్సవాలతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.





# నారాయణ గురుదేవ్ జయంతి వేడుకలు



**అల్వాల్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
శ్రీ నారాయణ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో 170 నారాయణ గురుదేవ జయంతి ఓనం సెలబ్రేషన్స్ కన్నుల పండుగగా శ్రీ నారాయణ విద్యా భవన్ గ్రీన్ ఫీల్డ్స్ కా నాజిగూడలో నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. తదనంతరం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు లో అరుంధతి ఆసుపత్రి చిత్రంగా వైద్య సేవలు అందిస్తున్నామని దాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. ప్రొఫెసర్ జగతి రాజ్ పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమం లు ప్రేక్షకులకు కనువిందు చేశాయి. ఈ కార్యక్రమంలో సువర్ణ కుమార్,జ బీజు పులి కాలే దత్తు, సొసైటీన ప్రెసిడెంట్ పవిత్రన్, విజయన్. మనోజ్ రమేష్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పక్కవాళ్ళతో గొడవ...

### న్యాయం చేయాలంటూ హైటెన్షన్ టవర్ ఎక్కి వ్యక్తి హల్చల్

### 'హంగమా చేసిన వ్యక్తిని సురక్షితంగా కిందికి దించిన జవహర్ నగర్ పోలీసులు

**జవహర్ నగర్, సెప్టెంబర్ 8 నినాదం న్యూస్,**
మురుగు నీరు ఇంటి ముందుకు వస్తుందని ఇరుగుపొరుగు కుటుంబాలు పరస్పరం ఘర్షణ చేసుకోగా నాకు న్యాయం చేయాలంటూ ఓ వ్యక్తి హైటెన్షన్ లైన్ టవర్ ఎక్కి వ్యక్తి హల్చల్ చేశారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి చెన్నాపురంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ కార్పొరేషన్ మదర్ థెరిస్సాకాలనీలో వెంకటేష్, భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. మరుగు నీరు ఇంటి ముందుకు వస్తుందని పక్కింటి వాళ్ళతో గొడవపడ్డాడు. దీంతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వెంకటేషన్ను కొట్టిన వారిని శిక్షించి న్యాయం చేయాలని హైటెన్షన్ టవర్ ఎక్కాడు. సమచారం అందుకున్న పోలీసులు విద్యుత్ అధికారులకు కరెంట్ నిలిపివేయాలని తెలిపారు. కరెంటును నిలిపివేయడంతో వెంకటేష్ కు ప్రాణపాయం లేదు. స్థానికులు సముదాయించి కిందికి దిగమని చెప్పిన వినలేదు. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వెంకటేషన్ను కిందికి దింపారు. వెంకటేష్ ప్రాణపాయం నుంచి బయటపడ్డాడు. మద్యానికి అలవాటు పడిన వెంకటేష్ గతంలోనే 3సార్లు హైటెన్షన్ టవర్ఎక్కిస్థానికులను కలవర పెట్టాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# పోగొట్టుకున్న ఫోన్‌ను దొరకబట్టి బాధితునికి అందజేసిన సీఐ



**జమ్మికుంట సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని దుర్గ కాలనీకి చెందిన చెన్న బోయిన సమ్మయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన ఫోన్ జేబులో నుండి ఎక్కడో జారిపోయిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రతి ఫోన్ ఐఎంఈ నంబర్ ఆధారంగా దొరకబట్టి ఆ ఫోను సమ్మయ్యకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పట్టణ సీఐ వరగంటి రవి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ రవి మాట్లాడుతూ ఫోన్లను జాగ్రత్తగా పెట్టుకోవాలని ఒకవేళ ఫోన్ లను ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లయితే ఫోన్ యొక్క ఐ ఎం ఈ నంబర్ ఆధారంగా దొరకబట్టి బాధితులకు అప్పగించడం జరుగుతుందని పట్టణ సీఐ తెలిపారు. పోగొట్టుకున్న ఫోను తిరిగి దొరకబట్టి తనకు అప్పగించిన పట్టణ సీఐ వరగంటి రవికి ఉపాధ్యాయుడు సమ్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గశరన్నవారాత్రోత్సవలు



**జగిత్యాల, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగే అష్టమ దుర్గశరన్నవారాత్రోత్సవలలో భాగంగా ఆదివారం వేదబ్రహ్మణుల సమక్షంలో శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ రూపకల్పనకు అంకురార్పణ చేశారు. కనకదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో 03 - 10-2024 నుండి 12-10-2024 వరకు అష్టమ దుర్గశరన్నవారాత్రోత్సవలు అష్టలక్ష్మి దేవాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా జరగనున్నాయని, అమ్మవారు ప్రతి రోజు వివిధ రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నరని భక్తులు తెలిపారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొనగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవిందుల రాధాకృష్ణ, వేద పండితులు, మాతలు కనకదుర్గ సేవా సమితి కమిటీ సభ్యులు, కార్యకర్తలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయిస్తే కేసులు తప్పవు

**చౌటుప్పల్ సెప్టెంబర్ 8(నినాదం న్యూస్)**
మద్యం అక్రమంగా విక్రయిచే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ హెచ్చరించారు. మండలంలోని తూప్రాన్ పేట్ గ్రామంలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్నారన్న ప్రాథమిక సమాచారంతో తన సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు చేశారు. గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న భక్తతట్ల జంగయ్య తండ్రి బుచ్చయ్య (52) ను అదుపులోకి తీసుకొని 7 లీటర్ల మద్యం బాటిల్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. మండలంలో నిషేధిత వస్తువులు, అక్రమ మద్యం ఇసుక రవాణా, వంటి అక్రమలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# జిట్టా బాలకృష్ణ కుటుంబానికి పరామర్శ

## బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు , మాజీ ఎంఎల్ఏ సుంకే రవిశంకర్

**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్)**
భువనగిరి జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్. బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు, మాజీ ఎంపిటిసి తిరుపతి, స్థానిక మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు అజయ్ ఇతర నాయకులు పరామర్శించారు. భువనిగిరి లో గత మూడు రోజుల క్రింద జిట్టా బాలకృష్ణారెడ్డి బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు అకాల మృతి చెందగా కుటుంబ సభ్యులను పరమార్శిచిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ జి వి రామకృష్ణారావు మాట్లాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నేత ఉద్యమ సహచరుడు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి అకాల మరణం చాలా బాధాకరం వారు లేని లోటు తీర్చలేనిది వారు ఎనలేని సమాజ సేవ చేశారన్నారు. తెలంగాణ యావత్తు సమాజమంతా వారిని మరచి పోలేక పోతుంది కూడా ఉద్యమకారులు



అందరు కూడా సహచరుని కోల్పోయినవని బాధపడుతున్నటువంటి సందర్భం అదేవిధంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# క్రికెట్ జట్టు విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన సుడా చైర్మన్

**కరీంనగర్, సెప్టెంబర్ 8(నినాదం న్యూస్ )**
బొమ్మకల్ శివారు రజ్వీ చమన్‌లో స్టార్ లైట్ బాక్స్ క్రికెట్ వద్ద జరిగిన టోర్నమెంట్ మదర్స్ అబుబాకర్ సిద్ధికి ఆధ్వర్యంలో జరిగింది. ఈ టోర్నమెంట్ లో ముష్వషిర్ జట్టు గెలుపొందింది. విజేతలకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కప్పు అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆటలు శారీరక మానసిక దృఢత్వానికి దోహద పడతాయని సెలవుదినాలలో ఇటువంటి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల పిల్లలకు మానసిక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రీటౌన్ సిఐ జాన్ రెడ్డి,సమద్ నవాబ్,అమెర్,శ్రవణ్ నాయక్,జాఫర్,మాసుం ఖాన్,షేహెన్ష, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,నదిం తది.తరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని అన్నారు. 18 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత మాజీ సీజేఐ ఎన్వీ రమణ గొప్ప నిర్ణయం వెలువరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఇళ్ల పట్టాలను జర్నలిస్టులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమానికి



తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న జర్నలిస్ట్ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పిందని అన్నారు. 18 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత మాజీ సీజేఐ ఎన్వీ రమణ గొప్ప నిర్ణయం వెలువరించారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు.

# ఇప్పటికే నివాసం ఉంటున్న గృహాలను తొలగించబోం : హైడ్రా

**హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నినాదం న్యూస్)**
ఎట్టి పరిస్థితుల్లోనూ సామాన్య ప్రజలు ఇప్పటికే నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని హైడ్రా ప్రకటన చేసింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే తాము కూలుస్తున్నామని హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు ఆగడం లేదు. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జా చేసిన నిర్మించిన కట్టడాలను కూలుస్తూ.. ఆక్రమణదారులకు నిద్ర లేకుండా చేస్తోంది. ఎటువంటి అనుమతలు తీసుకోకుండా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన బడా బాబులను హైడ్రా వదలడం లేదు. ఇదే సమయంలో సామాన్యుల ఇళ్లను హైడ్రా కూలుస్తుందంటూ ప్రచారం జరుగుతోంది. హైడ్రా కమిషనర్ రంగనాథ్



మాత్రం పేద, మధ్య తరగతి ప్రజల నిర్మాణాలను తాము కూల్చడం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ కొన్నిచోట్ల పేద, మధ్య తరగతి ప్రజలు నివాసం ఉంటున్న గృహాలను కూలుస్తున్నారంటూ వార్తలు వస్తుండటంతో హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సామాన్య ప్రజలు ఇప్పటికే నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని ప్రకటన చేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కట్టడాలను మాత్రమే తాము కూలుస్తున్నామని స్పష్టం చేశారు. ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణంలో ఉన్న కట్టడాలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.